కర్నూలు | నంద్యాల
వార్త
18 మే 2026 సోమవారం పేజీలు 4

# నూతన కార్యాలయ పనులు ముమ్మరం చేయాలి

**- రూ.3.65 కోట్ల బిల్లులు మంజూరుతో నిర్మాణ పనులకు ఊతం**
**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు మున్సిపల్, మే 17, ప్రభాతవార్త:**
కర్నూలు నగరపాలక సంస్థ నూతన కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణిత గడువులోపు పూర్తిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఎన్ఆర్ పేటలోని పాత కార్యాలయ భవనాన్ని పరిశీలించి అక్కడ ఇంకా మిగిలివున్న పాత ద స్త్రాలు, ఫర్నిచర్, ఇతర సామాగ్రిని వెంటనే తరలించాలని స్పష్టం చేశారు. రెండురోజుల్లో పాతకార్యాలయం పూర్తిగా ఖాళీ కావాలని ఎలాంటి సామాగ్రి అక్కడ మిగలకూడదని సూచించారు. నూతన కార్యాలయానికి అటంకం కలుగకుండా త్వరలోనే పాత కార్యాలయ భవనాన్ని కూల్చివేయనున్నట్లు తెలిపారు. గుత్తేదారుడికి బిల్లులు చెల్లింపుల ఆలస్యం కారణంగా నిర్మాణ పనులు నిలిచాయని ఇటీవలే రూ.3.65 కోట్ల బిల్లులు మంజూరు



చేసినందున ఇకపై పనులు మరింత ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష కుమార్‌రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఎంఈలు మనోహర్‌రెడ్డి, గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ కనెక్షన్లపై..
# చర్యలు ఏవీ..!?

**- విచ్చలవిడిగా అక్రమ విద్యుత్ కనెక్షన్లు**
**- అక్రమ విద్యుత్ కనెక్షన్లతో ఎల్ఎల్‌సీ కాలువకు గండి కొడుతున్న విద్యుత్‌శాఖ అధికారులు**
**- పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు**

2లో



**హాలహర్వి, మే 17, ప్రభాతవార్త;**
మండలంలోని బాపురం, పచ్చారపల్లి, నిట్రవట్టి, గూళ్యం గ్రామాల్లో ఎల్ఎల్‌సీ కాలువ నుంచి జలచౌర్యానికి రోజురోజుకు విచ్చలవిడిగా విద్యుత్‌శాఖ అధికారులు అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా తహసీల్దార్ అనుమతి లేకుండా యదథచ్ఛగా అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయకట్టు రైతులు విమర్శిస్తున్నారు. పొలానికి విద్యుత్ కనెక్షన్లు కావాలంటే తప్పనిసరిగా తహసీల్దార్ అనుమతి ఉండాలని రైతులు చెబుతున్నారు. అయితే విద్యుత్‌ఆఖ అధికారులు తహసీల్దార్‌అనుమతి లేకుండా ఇరిగేషన్ శాఖ అధికారుల...

# మే నెలాఖరుకే..వర్షాలు..!

- నైరుతి రుతుపవనాలు వచ్చేశాయ్...
- అండమాన్, నికోబార్ దీవులపై నైరుతి రుతుపవనాల విస్తరణ
- మే 26 ప్రాంతంలో కేరళ తీరానికి.. మాన్‌సూన్
- ఖరీఫ్ సాగుకు రైతుల్లో ఆశలు

• వివరాలు 2లో





**మండే ఎండల్లో ఉపశమనం కలిగించే చల్లని వార్త.. ఈ ఏడాది వర్షాకాలం రెండు మూడు వారాలు ముందుగానే ప్రారంభం కానుంది. ఈ నెలాఖరులోపు లేదా జూన్ మాసం మొదటి వారంలో వర్షాలు ప్రారంభమవుతాయని ఐఎండి ప్రకటించింది. ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోయే జనానికి ఇది చాలా మంచి విషయం. దీంతో రైతుల్లో ఖరీఫ్ సాగు పట్ల ఆశలు రేకెత్తాయి. ప్రతి ఏటా జూన్ మూడు, నాలుగు వారాల్లో ప్రారంభమయ్యే వర్షాలు.. ఈ ఏడాది జూన్ మొదటి వారంలోనే రానుండడం గమనార్హం. అయితే అల్పపీడనం తుఫానులు ఇతరత్రా వాతావరణం కారణాలతో మరింత ముందుగా రావచ్చు లేదా కొంత ఆలస్యం కూడా జరిగే అవకాశం లేకపోలేదు.**

**కర్నూలు, మే 16, ప్రభాతవార్త :**
ఎండల తీవ్రత మధ్య భారత వాతావరణ శాఖ చల్లటి సమాచారం అందించింది. అండమాన్ సముద్రంలోకి నైరుతి రుతు పవనాలు ప్రవేశించినట్లు ఐఎండీ ప్రకటించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని పలు ప్రాంతాలు, నికోబార్ దీవుల వరకు రుతుపవనాలు విస్తరించినట్లు వెల్లడించింది. అలాగే ఆగ్నేయ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా మాన్‌సూన్ చలనం ప్రారంభమైనట్లు తెలిపింది. రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో రుతుపవనాలు మరింత విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆగ్నేయ అరేబియా సముద్రం, మిగిలిన అండమాన్ ప్రాంతాలు, తూర్పు బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు క్రమంగా చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నెల 26 ప్రాంతంలో కేరళను నైరుతి రుతుపవనాలు తాకే అవకాశం ఉందని ఐఎండీ ప్రాథమికంగా అంచనా వేసింది. అయితే వాతావరణ పరిస్థితుల ఆధారంగా నాలుగు రోజుల వరకు ముందో వెనుకో మార్పు ఉండవచ్చని స్పష్టం చేసింది. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్ 1 నాటికి కేరళలోకి మాన్‌సూన్ ప్రవేశిస్తుండగా, ఈసారి కొంత ముందుగానే వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. కేరళలోకి ప్రవేశించిన అనంతరం రుతుపవనాలు క్రమంగా రాయలసీమ వైపు, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ మొత్తం, తెలంగాణ ప్రాంతాలకు

## నేడు వార్డుల ప్రతిపాదన ముసాయిదా ప్రచురణ

**– ఈనెల 24 వరకు సలహాలు, సూచనలు స్వీకరణ**
**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు మున్సిపల్, మే 17, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24న జారీచేసిన జీవో నం.65 ఉత్తర్వుల మేరకు కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 52 ఎన్నికల వార్డులను 68వార్డులుగా పునర్విభజనకు సంబంధించి ప్రతిపాదిత ముసాయిదాను సోమవారం ప్రచురించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం వార్డుల సరిహద్దులతో కూడిన ప్రతిపాదిత ముసాయిదాను అధికారికంగా ప్రచురించి మున్సిపల్, కలెక్టరేట్, ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల అధారంగా అన్నిసమగ్ర అంశాలను పరిగణలోకి తీసుకొని ఈముసాయిదాను రూపొందించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ముసాయిదాపై ప్రజలు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సలహాలు సూచనలు ఏవైనా ఉంటే ఈనెల 24వ తేది సాయంత్రం 5 గంటలలోపు నగరపాలక కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగానికి రాతపూర్వకంగా సమర్పించాలని కమిషనర్ కోరారు.

## గడ్డివాములు దగ్ధం..!

**: రూ 5 లక్షలు నష్టం.**



**ఆదోని మే 17 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో గడ్డివాముల దగ్గరమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల మేరకు చెవిటి రామాంజనేయులు ఒక్క లక్షలు రూపాయలు . చెవిటి రాఘవేంద్ర ఒక్క లక్షలురూపాయలు . చేవిటి రమేష్ కు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధ్యతలు తెలిపారు. గడ్డి వాము దగ్ధం జరుగుతున్న విషయాన్ని ఫైర్ సిబ్బందికి తెలియపరచడంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని నిప్పును అదుపు చేయడంతో భారీ ఆస్తి నష్టం జరగకుండా అదుపు చేసినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు.బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని రైతుల ప్రభుత్వాన్ని కోరారు

# కురువ విద్యార్థులకు.. ప్రోత్సహాక బహుమతులు..!



**: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు సీటీ, మే16, ప్రభాతవార్త:**
కర్నూలులో కురువ విద్యార్థులకు ప్రతిభా పురస్కారా లప్రధానోత్సవ కార్యక్రమాన్ని సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. విద్యాపరంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. కర్నూలు నగర సమీపంలోని పెద్దపాడు రోడ్ లోని ఏ.పీ.మోడల్ స్కూల్ ప్రక్కన ఉన్న శ్రీ భీరలింగేశ్వర స్వామి ప్రాంగణం నందు కురువ విద్యార్థుల ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, కోశాధికారి కే.సి.నాగన్న ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, బి. వెంకటేశ్వర్లు, కె. టి.ఉరుకుందు, నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు కార్యదర్శి బి. రామకృష్ణ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ నరసరాం కోడుమూరు ఎక్సైజ్ సీఐ శ్రీమతి మంజుల,ఉమ్మడి జిల్లా గొర్రెల సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసులు, కల్లూరు సహకార సంఘం చైర్మన్ పర్ల శేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ కురువ వెంకటరాముడు గొర్రెల సహకార సంఘం డైరెక్టర్లు ఎం.కే మద్దిలేటి, యుగంధర్ రేమట సర్పంచ్ వెంకన్న జిల్లా మహిళా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు టీ లీలమ్మ,అనిత పాల్గొన్నారు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదవ తరగతి ఇంటర్ మీడియేట్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు కర్నూలు జిల్లా కురువ సంఘం తరపున కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి కురువ నాగరాజు చేతుల మీదుగా ప్రోత్సహక బహుమతులు 160 మందికి ధనుంజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షీల్డ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఇంతమంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తమ చదువును ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఈ వేదిక ద్వారా దిశానిర్దేశం చేశారు. ఉన్నత విద్యలో కురువ విద్యార్థులు రాణించడానికి అవసరమైన ఆర్థిక, విద్యాపరమైన సహాయాన్ని అందించడానికి భరోసా ఇచ్చారు. ఒకప్పటి గొర్రెల కాపరులుగా కాకుండా విద్యావేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. దేశం గర్వించే విధంగా విద్యను అభ్యసించాలని కోరారు. పిల్లలను చదివించాలని, అందరూ ఐక్యమత్యంతో ఉంటే అన్ని సాధించుకుంటారని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో,జిల్లా నాయకులు కురువ పాపరాయుడు, బి.సి.తిరుపాలు,అల్లూరు వెంకటేశ్వర్లు, మద్దిలేటి, పెద్దపాడు పుల్లన్న, మండల నాయకులు రాంగోపాల్, పెంచికలపాడు కృష్ణ, అల్లబాబు కనికిటీ రేవంత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ ఆలోచనా విధానంతో..
# ప్రభుత్వ స్కూల్స్‌లో.. మంచి ఫలితాలు

**: ప్రభుత్వ స్కూల్ టెన్త్ విద్యార్థులతో మంత్రి టీజీ భరత్ లంచ్ మీట్**



**కర్నూలు హాస్పిటల్ మే 17 ప్రభాతవార్త :**
కర్నూలు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి టెన్త్‌లో మంచి మార్కులు తెచ్చుకున్న టాప్ 5 విద్యార్థులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా ఇంట్లో ప్రత్యేక విందు ఇచ్చారు. విద్యార్థులకు ఫోన్ చేసి ఇంటికి ఆహ్వానించి విద్యార్థులతో కలిసి లంచ్ చేశారు. విద్యార్థులను అభినందించి, నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. భవిష్యత్తులో చదివే ఉన్నత చదువుల్లో కూడా ఇలాగే మంచి మార్కులతో రాణించాలని మంత్రి టీజీ భరత్ వారితో చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌కి ధీటుగా ప్రభుత్వ స్కూల్‌ను తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆయన కృషి వల్లే ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో మంచిగా రాణించినట్లు చెప్పారు. విద్యార్థులు సైతం మంత్రి లోకేష్ ఆలోచనా విధానం తమకు ఎంతో ఉపయోగపడిందని చెప్పినట్లు టీజీ భరత్ చెప్పారు. ఈ లంచ్ మీట్‌లో డాక్టర్ ఏ.పి.జే అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ విద్యార్థులు పిక్కిలి లిఖిత593, పింజరి గిరీష591, మీసాల మేఘన 587, కురువ మల్లికార్జున581 మార్కులు, సీ.క్యాంపు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి గాజుల రోహిత582 పాల్గొన్నారు. మంత్రి టీజీ భరత్ గుప్తా స్వయంగా ఇంటికి పిలిచి అభినందించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ లంచ్ మీట్‌ను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మిరప పంటను..
# చోరీ చేసిన దుండగులు..!

**- పోలీసుల అదుపులో నిందితులు - నిందితులపై కేసు నమోదు**

**మంత్రాలయం, మే 17, ప్రభాతవార్త;**
మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో గుర్తు తెలియని దుండగులు మిరప పంటను చోరీ చేశారు. అయితే ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. వివరాల మేరకు... గ్రామానికి చెందిన బోయ తలారి చిన్న భీమన్న అనే రైతు తనకున్న భూమిలో ఐదు ఎకరాలు మిరప పంటను సాగుచేశాడు. ప్రస్తుతం రైతు మిరపను తన పొలంలోనే నిల్వ ఉంచాడు. అయితే శనివారం రాత్రి సమయంలో రైతు పొలంలో ఉన్న మిరపను దుండగులు ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న రైతు మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దుండగులను పట్టుకోవాలని వెతికారు. మాధవరం స్టీల్ ఫ్యాక్టరీలో సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. ఈ సీసీ కెమెరాలో దుండగులను గుర్తించి స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ విచారణలో దుండగులు చరీఈ చేసిన మిరపను ఎక్కడ ఉంచారో కనుగొన్నారు. పోలీసుల చొరవతో చోరీకి గురైన మిరపను రైతుకు అందించారు. దీంతో రైతు ఊపిరి పీల్చుకున్నాడు. ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు. మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# వేల్పనూరు రోడ్డు మంచినీళ్ళ వాగు దగ్గర.. ఘోర రోడ్డు ప్రమాదం..!

**– ఒకరు మృతి..ఇద్దరి పరిస్థితి విషమం**

**వెలుగోడు,మే 17,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వెలుగోడు–వేల్పనూరు రహదారి మంచినీళ్ళ వాగు మలుపు వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలు అయిన సంఘటన చోటు చేసుకుంది. స్తానికులు ఇచ్చిన వివరాల మేరకు వడ్లరామాపురం గ్రామానికి చెందిన కాసారపు అశోక్‌కుమార్, గుంత కందాల గ్రామానికి చెందిన సౌందరాజు ఇద్దరు స్నేహితులు వేల్పనూరు సి.ఎస్.ఐ. చర్చి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని వెలుగోడుకు వస్తుండగా రేగడగూడూరు గ్రామానికి చెందిన అర్షద్ తన తండ్రి మౌలాలి



బండి ఆత్మకూరు గ్రామంలో హామలీ పని ముగించుకొని స్వగ్రామం రేగడగూడూరు వెళుతుండగా వెలుగోడు–వేల్పనూరు గ్రామల మధ్య మంచినీళ్ళవాగు మలుపు వద్ద వేగంగా ఎదురుఎదురుగా వస్తున్న రెండు ధ్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో వడ్ల రామాపురం ఆశోక్‌కుమార్(22) అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను 108 వాహనంలో వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి అత్యవసర చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



# హిందూ సమాజసేవలో ధన్యజీవి శ్రీనందిరెడ్డి సాయిరెడ్డి

**కర్నూలు విద్య, మే 17, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ పశ్చిమాంధ్ర ప్రాంతంగా ఉన్నప్పుడు కర్నూలు జిల్లా అధ్యక్షులుగా 2012లో తమ సామాజిక ధార్మికసేవలను నందిరెడ్డిసాయిరెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్నిప్రఖండలలో పర్యటన చేస్తు ఎక్కవ సమయాన్ని కార్యకర్తలతో గడిపేవాడు. 2015లో దక్షిణాంధ్ర ప్రాంత కార్యధ్యక్షులుగా, ప్రాంత అధ్యక్షులుగా తనదైన విశిష్ట శైలిలో నిరంతరం హిందూ సమాజపు పనిలో నిమగ్నమయ్యేవారు. సాయిరెడ్డికి జి పుల్లారెడ్డి ఆదర్శం. వారు స్థాపించిన విజ్ఞానపీఠం అరక్షిత శిశు మందిరాన్ని దర్శించిన తరువాత వారికి సేవారంగంలో పాలుపంచుకోవాలనుకునేవారు. ఆవిధంగా విశ్వహిందూ సంస్థలోకి ప్రవేశం జరిగింది. నగరంలో అనేక దేవాలయాల నిర్మాణాలు, నిర్వహణలో వారి యోగదానం మరువరానిది. నందికొట్కూరు రోడ్డులోని శ్రీవరసిద్ది వినాయక దేవస్థానం, అరోరానగర్ రాజరాజేశ్వరీ దేవాలయం, నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ, భారతమాత మందిరం అందులో కొన్ని. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయాల నిర్మాణంలో నందిరెడ్డి సాయిరెడ్డి పాత్ర మరువలేం. విశ్వహిందూ పరిషత్ అధికారులందరితో చక్కటి సాన్నిహిత్యం ఉన్నవారు శ్రీసాయిరెడ్డి గత పది సంవత్సరాల నుండి ప్రతి అరు నెలలకు ఒకసారి జరిగే అన్ని రాష్ట్ర రాజధానులలో జరిగే సమావేశాల్లో పాల్గొనడమే కాక దక్షిణాంధ్ర ప్రాంత సమావేశాలను రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వైభవంగా నిర్వహింపజేశారు. హిందూ సమాజసేవలో ధార్మిక పరిరక్షణలో ఆయన చేసిన సేవలు ఎన్నో మరెన్నో చిరస్మరణీయమైనవి. సంస్థ పట్ల ఆయన చూపిన నిబద్ధత. అంకిత భావం ఆయన చేసిన సేవలు కార్యకర్తలందరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. అటువంటి మహామనిషి ఈరోజు మన మధ్య లేకపోవడం అత్యంత విషాదమైన విషయం. వారి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు స్వాంతన చేకూర్చాలని బౌతికంగా వారి పొగొట్టుకున్న కుటుంబ సభ్యులకు బంధు మిత్రులకు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలకు ప్రఘాడ సానుభూతి తెలియజేస్తున్నామన్నాం. నందిరెడ్డి సాయిరెడ్డి పార్థివ దేహం కర్నూలు ఏ క్యాంపు చైతన్యపురి కాలనీ, జార్జ్ కళాశాల దగ్గర ఉండే వారి స్వగృహంలో కార్యకర్తల సందర్శనార్థం నేడు ఉదయం 9 గంటల వరకు ఉంచబడుతుంది. అనంతరం అంతిమయాత్ర ప్రారంభమై కర్నూలు పాతనగరంలోని జమ్మిచెట్టు వద్ద ఉన్న హరిచంద్ర ఘాట్ నందు వారి అంతిమ సంస్కారాలు జరుగుతాయని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ తెలిపారు.



# కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేస్తోంది..

**కర్నూల్ హాస్పిటల్, మే 17, ప్రభాతవార్త :** కర్నూలు బిర్లా కాంపౌండ్‌లోని కార్యాలయంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కృషి జరుగుతోందన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1523 ఫ్యాకల్టీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారని, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు, 6 వేలకుపైగా కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపట్టారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల ఖాళీల భర్తీకి కూడా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసిందని, ప్రస్తుతం యువతకు సువర్ణ యుగం ప్రారంభమైందని పేర్కొన్నారు.



# సమ్మర్ ఎగ్జిబిషన్ ప్రారంభం..

**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :** కర్నూలు నగరవాసులకు చెక్ పోస్ట్ లోని దేవి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు.. కర్నూలులో గతంలో ఎప్పుడు లేని విధంగా అతి భారీ తగ్గింపు ధరలతో సమ్మర్ ఎగ్జిబిషన్ సేల్ ను.. కర్నూలు నగర వాసులకు అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు ప్రసాద్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ లోని దేవి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. .. మహిళా విభాగం నందు బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే అందిస్తున్నట్లు వివరించారు. ఈ ఎగ్జిబిషన్ కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుందని,నగరవాసులు ఇటువంటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో తనిఖీలు..

**: మేడం కాంపౌండ్, సంకల్ బాగ్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రగ్స్ పరీక్షలు**

**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :** జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం కర్నూలు ఇన్‌చార్జ్ డీఎస్పీ ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో టూ టౌన్ సీఐ శ్రీధర్, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది కలిసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడం కాంపౌండ్, సంకల్ బాగ్ తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా పోలీస్ శాఖకు అందుబాటులో ఉన్న డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌ను వినియోగిస్తూ అనుమానిత యువకులపై ప్రత్యేక డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. గంజాయి సేవించిన వారిని గుర్తించి, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల సందర్భంగా యువతకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112, డయల్ 100 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు సూచించారు. ప్రజల సహకారంతో మాదకద్రవ్యాల నిర్మూలన మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.



# జనసేనలో చేరికలు




**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :** కోడుమూరు నియోజకవర్గం పరిధిలోని కర్నూలు మండలం దిన్నదేవరపాడు గ్రామానికి చెందిన బి. చిత్రసేనుడు, బి. శ్రీనివాసులు, బి. శివకుమార్, ఎం. శ్రీను, బి. రాము, బి. రమేష్, బి. శేషు కుమార్, బి. జయన్న ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు, పెద్దలు ఆదివారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై ఈ చేరికలు జరిగినట్లు నాయకులు తెలిపారు. స్థానిక బిర్లా కాంపౌండ్ సాయి వసంత్ కాంప్లెక్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతా సురేష్ బాబు సమక్షంలో కొత్త సభ్యులు పార్టీలో చేరి కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన కుమ్మరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పివివి సుబ్బయ్య, కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్, దిన్నదేవరపాడు లక్ష్మన్న, కృష్ణ బాబు, దేవమాడ జాన్, ఆకెపోగు విజయకుమార్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని కొత్తగా చేరిన సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన తాలీం ఏ హునర్ ప్రవేశ పరీక్ష

**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి :** ముస్లిం పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ˘తాలీం ఏ హునర్ (వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్) పథకాన్ని ప్రవేశపెట్టిందని, కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత ఇంటర్మీడియట్, ఐఐటి, జెయియి, నీట్ శిక్షణ కొరకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్ష. కేంద్రాలను జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని సయ్యద్ సబిహా పర్వీన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి నస్యం మొహమ్మద్ ఫరూక్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ గారి చొరవతో ఈ అద్భుతమైన అవకాశం ముస్లిం విద్యార్థులకు దక్కిందని తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ముస్లిం విద్యార్థులు టాలెంట్ టెస్టులో ఎంపికైన వారికి కార్పొరేట్ కళాశాలల్లో 100 ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యతో పాటు ఐఐటి, జెయియి, నీట్, ఎంసెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. విద్యార్థినులకు ఈ పథకంలో 33 రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. లో గల నేషనల్ డిగ్రీ కళాశాల, అలాగే బైర్మల్ వీధిలోని మున్సిపల్ హైస్కూల్లో వారు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.



# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**కర్నూలు హాస్పిటల్, మే 17, ప్రభాతవార్త :** కర్నూలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై వివక్ష వద్దు" నినాదంతో క్యాండిల్ లైట్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యాలయం నుంచి కర్నూలు వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవీ బాధితులకు మనోధైర్యం కల్పించడం కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. సకాలంలో పరీక్షలు చేయించుకొని ఏఆర్‌టి మందులు వాడాలని సూచించారు. డాక్టర్ ఎల్. భాస్కర్, వైద్యాధికారులు, ఏఆర్‌టి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




# బాలుడిని తల్లిదండ్రులకు అప్పిగింత

**నంద్యాల, మే 17, ప్రభాతవార్త ప్రతినిధి :** తల్లి మందలించడముతో మనస్థాపానికి గురైన బాలుడికి తిరిగి తల్లిదండ్రులకు అప్పిగించారు ఎయస్‌పి.జావలి వివరాలోకి వెల్లితే ఈ నెల 9వ తేదిన మైనరు బాలుడు నాగరాజు తన తల్లి చిన్న విషయంలో మందలించడముతో నందమూరి నగరులోలోని తన ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెల్లి పోయాడు. ఈవిషయాన్ని పోలీసులకు పిర్యాదు చేయడముతో ఎయస్‌పి జావలి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. సిసియస్ టీం మరియు తాలూక పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడము జరిగింది.దీనితో పోలీసులు బప్పాండు రైల్వే స్టేషన్ జనసంచారము ఉన్న ప్రాంతాలను తనికీలు చేపట్టారు.సాంకేతిక సమాచారము స్థానిక సమారము సేకరనణ అదారముగా బాలుడి అసూకి కసాపురము అంజనేయస్వామి గుడి గుంతకల్ వద్ద ఉన్నాడాని 16వ తేది సురక్షితముగా పట్టుకున్నారు. అనంతరము బాలుడి కుటుంబ సభ్యులు వివరాలు దృవీకరించి అవసరమైన చట్టప్రక్రియలను పూర్తి చేసి తల్లిదండ్రులుకు అప్పిగించామని ఎయస్‌పి చెప్పారు.



# అమ్మో నగరులోని రెండవ ట్యాంకునా?

**: హడలు ఎత్తుతున్న నగరువాసులు? : అసాంఘిక కార్యాకాలాపాలకు అడ్డంగా మారిన ట్యాంకు**

**నంద్యాల, మే 17, ప్రభాతవార్తప్రతినిధి :** వేసవి తాగునీటికిఎంత ప్రాదాన్యత ఉందో అందరికి తెలుసు తాగు నీటి అవసరాల కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తుంది. లక్షల రూపాయలు వెచ్చిన ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ట్యాంకు నిర్మాణము చేస్తే నేడు అ ట్యాంకు అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డంగా మారింది. నిత్యము మందుబాటు, అల్లరిమూకలకు నిలయంగా మారిందని చెప్పారు. అది ఎక్కడో కాదు జిల్లా కేంద్రము నంద్యాలలోని వైయస్ నగరులోని రెండ నీటి ట్యాంకు .ఈట్యాంకులు నిర్మాణము కోసం ప్రభుత్వం లక్షలు రూపాయలు వెచ్చించి నిర్మాణము చేపట్టింది. అయితే ట్యాంకు చుట్టు కాంపొండు వాల్ నిర్మాణము మరచారు.ఈ ట్యాంకు చుట్టు సుమారు 5000 కుటుంబాలు నివాసము ఉంటున్నారు. ఇన్ని కుటుంబాలు ఉన్న కూడా ఎవరు అ అల్లరి మూకలను ఎదిరించ లేక పోతున్నామని అంటున్నారు. ఈవిషయముపై పలుమార్లు పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకున్నపాపాన లేదు.వారిని ఎదిరింగచే సత్తా కాలనీలో ఎవరిక లేదు. ఇదే అల్లరిమూకలకు ఒక అయుదముగా మారింది. పగలు రాత్రి అనే తేడా లేకుండా నిత్యము ఇక్కడ మందుబాటు చిందులు వేస్తుంటారు. అలాగే రాత్రి అయితే ట్యాంకు పై బాగాన ఎవరికి చెప్పుకోలేని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని కాలనీ వాసులు అంటున్నారు. అలాగే ఈ నగరులో దోపిడిలకు , చోరీలకు ఒకక అడ్డాగా మారిందని కూడా అంటున్నారు.ఈ ట్యాంకు సమీపములో చర్చిలు, మశీదులు కూడా ఉన్నాయి,. రాత్రి వేలల్లో ఎవరైన భగవంతుని ద్యానించుకుందామని వెల్లడానికి కూడా భయపడుతున్నట్లు చెబుతున్నారు. పగలు లేదు. రాత్రి లేదు నిత్యము అక్కడే మందుబాటు చిందులు వేసుకుంటు ఉంటారని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇటీవల జిల్లాకు వచ్చిన నూతన యసఖ్‌పి సునీల్ షేరాన్ సారు అయిన ఈ ట్యాంకు పరిసరాలపై కాస్త దృష్టి పెట్టి ఇక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యాకలాపాలను నివారిస్తే ముస్లీంలు, క్రైస్తవులు భక్తితో భగవంతుని నామస్మరణ చేసుకుంటారని కాలనీ వాసులు కోరుతున్నారు.



# కురువలు విద్య సామాజిక రాజకీయంగా ఎదగాలి

**గోనెగండ్ల, మే, 17, ప్రభాతవార్త :** విద్యపరంగా, సామాజికరంగా, రాజకీయంగా ఆర్థికంగా ఎదిగిన నాడే కురువల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర కరువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర కురువ సంఘం ఉపాధ్యక్షుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య అన్నారు. ఆదివారం గాజులదిన్నె ప్రాజెక్టు ఆవరణం నందు మండల కురువ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలో గత. పదవ తరగతి పరీక్షలలో కురువ విద్యార్థులు 500 మార్కులు ఆ పై సాధిం చిన వారి లిస్టును తయారు చేసి ఈ నెల 31న గాజులదిన్నె ప్రాజెక్టులో జరిగే కురవ సభలో వారికి ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. త్వరలో స్థానిక ఎన్నికలు రాబోతున్నాయి కావున కురవలు ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధంగ ఉండాలని పిలుపునిచ్చారు. గోనెగండ్ల మండలంకు చెందిన ఎంపీపీ, జెడ్పీటీసీ పదవులు కురువలకు కేటాం యించాలని కోరారు. గత కొంతకాలంగా కురువలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగక పోవడంతో విద్యకు దూరమై పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాలం మారిం దని కురువలు కూడా తమ పిల్లలను చదివిస్తున్నారని వారన్నారు. బాల్య వివాహాలు మానివేయాలని సూచించారు. ఈ నెల 31 వ తేదిన జరిగే కురువ సభకు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి హాజరవుతారని వారు తెలిపారు. కురువల అభివృద్ధికి టీడీపీ నిరంతరం కృషి చేస్తుందని వారు గ ర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బుడ్డప్ప, కురువ సంఘం యువజన నాయకుడు పిల్లిగుండ్ల కృష్ణ సాగునీటి సంఘం అధ్యక్షుడు అలువాలశ్రీనివాసులు, కుల మా వెంకటేశ్వర్లు, నెరుడుప్పల శ్రీనివాసులు, సుధాకర్, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి..!

**: ఆటోను తాడుతో లాగుతూ సీపీఐ నాయకుల నిరసన..**

**బనగానపల్లె, మే 17, ప్రభాతవార్త:** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ బనగానపల్లె మండల సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొండపేట నుంచి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ఆటోను తాడుతో లాగుతూ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ధరల పెంపు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా పనిచేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల కేవలం వాహనదారులకే కాకుండా సామాన్య ప్రజల జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరిగి పంటల సాగు భారంగా మారిందని తెలిపారు. ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ఇంధన ధరల పెంపుతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఉపశమనం కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలు పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని విమర్శించారు. ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. దేశంలో ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రచార రాజకీయాల్లో మునిగిపోయిందని ఆరోపించారు. సీపీఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరలపై విధిస్తున్న అధిక పన్నులను రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సమితి సభ్యులు శివనాగయ్య, ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె మండల అధ్యక్షుడు మతేష్, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు ఎల్లేశ్వరమ్మ, కార్యదర్శి స్వరూప, సీపీఐ నాయకులు సుబ్బయ్య, రవి, మహిళా నాయకులు నరసమ్మ, మహాలక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.




# మే నెలాఖరుకే..వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి ) : విస్తరించే అవకాశముంది. సాధారణంగా కేరళ ప్రవేశం తర్వాత సుమారు పది రోజుల్లో ఏపీకి మాన్‌సూన్ చేరుతుంది. ఈసారి ముందస్తు ప్రవేశం జరిగితే తెలుగు రాష్ట్రాల్లో కూడా వర్షాలు త్వరగా ప్రారంభమయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. గత ఏడాది కూడా నైరుతి రుతుపవనాలు సాధారణ తేదీ కంటే ముందుగానే కేరళను తాకాయి. అనుకూల వాతావరణ పరిస్థితులు, అల్పపీడన ప్రభావంతో మాన్‌సూన్ వేగంగా విస్తరించింది. ఈసారి కూడా అలాంటి పరిస్థితులు కొనసాగితే ఖరీఫ్ సీజన్ ముందస్తుగా చురుకుగా మారే అవకాశాలు ఉన్నాయి. అండమాన్ ప్రాంతంలో రుతుపవనాల ప్రవేశంతో దేశంలో వర్షాకాలానికి ప్రారంభ సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో రైతులు ఖరీఫ్ సాగు పనులకు సన్నద్ధమవుతుండగా, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తొలకరి వర్షాలపై ఆశలు పెరుగుతున్నాయి.

# అక్రమ విద్యుత్ కనెక్షన్లపై.. చర్యలు ఏవీ..!?

(మొదటి పేజీ తరువాయి ) : నిబంధనలు పట్టించుకోకుండా డబ్బులు తీసుకుని ఎల్ఎల్‌సీ కాలువకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఎల్ఎల్‌సీ కాలువకు ఇచ్చిన అక్రమ విద్యుత్ కనెక్షన్లు తొలగించి ఆయకట్టు భూములకు సక్రమంగా సాగునీరు అందేలా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై హాలహర్వి తహసీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అక్రమ విద్యుత్ కనెక్షన్లు విషయంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి అక్రమ విద్యుత్ కనెక్షన్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లకు అనుమతి ఇవ్వలేదని ఆయన తలెఇపారు. ఈ విషయాన్ని ఎల్ఎల్‌సీ అధికారులకు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రధానం

**: అవార్డులు అందుకున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు స్వయంప్రభ, ఖాజా బేగ్..**

**వెల్దుర్తి, మే 17, ప్రభాతవార్త :** రవీంద్రనాథ్ టాగూర్ నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా జరిగిన ముగింపు వారోత్సవాలలో భాగంగా సాహిత్య రంగం లో కళా రంగంలో, విద్యారంగంలో విశిష్ట సేవలు చేసిన పదమూడు మంది కి కర్నూలు సెంట్రల్ లైబ్రరీలో ఆదివారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఇందులో వివిధ పోటీ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్య అవార్డు గ్రహీతలు శ్రీమతి కె. స్వయం ప్రభ, ఎం. ఖాజా బేగ్ కి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ కర్నూలు మరియు నైస్ యూత్ ఫర్ యూత్ కల్చర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ,కర్నూలు సంస్థలు సంయుక్తంగా రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ ఎక్స్ లెన్సి అవార్డ్ ప్రదానం చేసి సన్మానం చేశారు. ఈ కార్య క్రమానికి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర , సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల అధినేత కె. వి సుబ్బారెడ్డి , డిఎస్పీ మహబూబ్ భాష , డా. హరికిషన్ , జేయస్సార్కే శర్మ , రాయపాటి శ్రీనివాసులు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టుపై న్యాయపోరాటం చేస్తా..! : కోనేరు

**ఎమ్మిగనూరు టౌన్, మే 17, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణములోని కోతులబావి ఆంజనేయస్వామి దేవాలయ ప్రహరీ కూల్చివేతకు వ్యతిరేకంగా నిర్వహించిన శ్రీ హనుమ కరసేవ కార్యక్రమం సందర్భంగా తనను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపించారని కోనేరు నాగేంద్ర ప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీ ఉదయం పట్టణ సీఐ కంబగిరి రాముడు సిబ్బందితో కలిసి తనను అరెస్ట్ చేశారని తెలిపారు. అరెస్ట్ చేసిన వెంటనే గౌరవ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండా నేరుగా జైలుకు తరలించారని పేర్కొన్నారు.ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్ట్, కోర్టు ఆదేశాలు లేకుండానే బైండోవర్ కేసు పేరిట ఎమ్మిగనూరు తహసీల్దార్ శ్రీనివాసులు ఆరు నెలల శిక్ష విధిస్తూ జైలుకు పంపించారని విమర్శించారు. కర్నూలు జిల్లా జైలు అధికారుల సూచనల మేరకు తన న్యాయవాదులు చర్యలు తీసుకోవడంతో మూడో రోజున విడుదలైనట్లు తెలిపారు. ఒక నాయకుడిని లక్ష్యంగా చేసుకొని దేవాలయ వ్యవహారాన్ని అడ్డుపెట్టుకొని తనపై అక్రమ చర్యలు చేపట్టారని ఆరోపించారు. టెర్రరిస్ట్‌ను కూడా ఈ విధంగా అరెస్ట్ చేసి జైలుకు పంపలేదని,బ్రిటిష్ పాలనలో కూడా ఇలాంటి ఘటనలు జరగలేదు అని కోనేరు నాగేంద్ర ప్రసాద్ వ్యాఖ్యానించారు. జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా జడ్జితో విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన అధికారులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని కోరారు. ఈ అంశంపై న్యాయపోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.



# ఇంధన ధరల పెంపు వెంటనే వెనక్కి తీసుకోవాలి

**: ఖాసిం వలి**



**ఎమ్మిగనూరు టౌన్, మే 17, ప్రభాతవార్త:** పెట్రోల్,డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై అదనపు భారం మోపడం తగదని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఇంధన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక హెచ్‌పి పెట్రోల్ బంక్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ వర్గ కోఆర్డినేటర్ ఖాసిం వలి మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్‌పై రూ.4, డీజిల్‌పై రూ.3 పెంచి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ఇంధన ధరల పెంపుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు, ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరలను కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వీరేష్ యాదవ్, షబ్బీర్ దేశాయ్, అషిఫ్, దేశ్ పాండే, గోనెగండ్ల కాశీం, గోల్డ్ రఫిక్, రెహమాన్, నరసప్ప, అజయ్, బాషా పాల్గొన్నారు.

# 561 మార్కులతో మెరిసిన సాయి ప్రియకు ఘన సన్మానం

**ఎమ్మిగనూరు టౌన్, మే 17, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థులకు ఘనంగా ప్రతిభ పురస్కారాల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కర్నూలు నగరంలోని పెద్దపాడు రోడ్‌లో, ఏపీ మోడల్ స్కూల్ పక్కన ఉన్న బీరలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామానికి చెందిన రవికుమార్ గారి కుమార్తె సాయి ప్రియ పదవ తరగతిలో 561 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు కురువ సంఘం పెద్దలు ఆమెకు ప్రతిభ పురస్కారం అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు.సాయి ప్రియ సాధించిన విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, కురువ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సంఘం పెద్దలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కురువ సంఘం పెద్దలు, నాయకులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# "తాలీమ్ ఎ హునర్" టాలెంట్ పరీక్ష పై మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :** తొలి పైలట్ ప్రాజెక్ట్ తాలీమ్ఎహునర్" టాలెంట్ పరీక్ష కర్నూలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడింది. మైనార్టీ విద్యార్థుల విద్యా ప్రగతిని లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ద్వారా ఎంపికైన విద్యార్థులకు రెండు సంవత్సరాల కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్య, హాస్టల్ సౌకర్యం, అలాగే జేఈఈ, నీట్, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,392 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా, కర్నూలు జిల్లాలో 910 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఉస్మానియా కళాశాల మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ టౌన్ మోడల్ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్, తాలీమ్ఎహునర్ జిల్లా నోడల్ ఆఫీసర్ మరియు ఇన్‌చార్జ్ డాక్టర్ సయ్యద్ సమీఉద్దీన్ ముజమ్మిల్ తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 910 మంది విద్యార్థుల్లో కేవలం 85 మంది మాత్రమే గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సూపరింటెండెంట్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ ముక్తార్, అదోని వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ సుహైల్ తదితర అధికారులు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు.



# వాహనాలకు తాళ్ళు కట్టి లాగుతూ నిరసన తెలిపిన సి.పి.యం.

**నందికొట్కూరు, మే 17, ప్రభాతవార్త :** కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఒక మాట ఎన్నికల తరువాత ఒక మాట చెప్పి మోసం చేస్తున్నారని నిరసిస్తూ సిపిఎం పార్టీ నాయకులు వాహనాలకు తాళ్ళు కట్టి లాగుతూ నిరసన తెలిపారు. ఆదివారం స్తానిక మార్కెట్ యార్డు దగ్గర జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ మాట్లాడుతు పెట్రోలు, డీజల్, లీటర్‌పై రూ.3 పైగా పెంచడం వలన ప్రజలపై ఏడాదికి దాదాపు



1200 కోట్లు, డీజిల్‌పై రూ.2190 కోట్లు చొప్పున భారం పడుతుందని వారు తెలిపారు. వీటి మూలంగా నిత్యావసర సరుకుల ధరలుపెరిగి సామాన్య ప్రజలపై పెనుభారం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాక వ్యవసాయానికి వినియోగించే ట్రాక్టరు పంపుసెట్లు, ఆక్వా సాగు చేసే రైతులు,చెరువుల్లో ఆక్సిజన్ లెవెల్స్ కోసం ఏరియేటర్లు నడపడానికి పెట్టుబడులు పెరిగిపోతాయన్నారు. ఇప్పటికే గ్యాస్ ధరలు, విద్యుత్ చార్జీలు పెరిగి ఇబ్బందులు పడుతున్న ప్రజలపై భారం వేయడం దారుణమని ప్రజల ఆగ్రహానికి గురికాక ముందే ధరల పెంపు నిర్ణయాన్ని రద్దు చేసుయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొంగర వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, పాండు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ దస్తగిరి సేవలు మరువలేనివి

– సీఐ వేణుగోపాల్



**దేవనకొండ, మే 17, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న కానిస్టేబుల్ దస్తగిరి సాధారణ బదిలీల్లో భాగంగా ఓర్వకల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బదిలీ అయిన కానిస్టేబుల్ దస్తగిరికి సీఐ వేణుగోపాల్, పోలీసు సిబ్బంది శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ కానిస్టేబుల్ దస్తగిరి విధి నిర్వహణలో నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించే వాడన్నారు. కేసుల పరిష్కారంలో ముందుండేవారని సేవలను కొనియాడారు. ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబులళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ డే

**నందికొట్కూరు, మే 17, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఎయిడ్స్ ప్రివెన్స్ మరియు కంట్రోల్ యూనిట్ ఆధ్వర్యంలో ఏపిఎస్ఎసిఎస్ మరియు దిశా బృందం కర్నూలు వారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ ఎయిడ్స్ కొవొత్తుల మెమోరియల్ డే నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్. పి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతు మెమోరియల్ డే అనేది హెచ్ఐవి, ఎయిడ్స్ కారణంగా మృతి చెందిన వారికి నివాళీలు అర్పించడానికి మరియు భాధితులకు సంఘీభావం తెలపడానికి నిర్వహించబడే ఒక ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. ఈ మొమోరియల్ ద్వారా హెచ్ఐవి అనేది ప్రాణాంతక వ్యాధి కాదని సరైన సమయంలో చికిత్స తీసుకొని మందులు మరియు సమాజం ఇచ్చే ఆదరణ ధైర్యంతో హెచ్ఐవి భాధితులు సాధారణ జీవితాన్ని గడపవచ్చని డాక్టర్ తెలిపారు. ర్యాలీ అనంతరం ఏఎన్ఎం సంతోసమ్మ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషన్స్ అశోక్, శారద, హాస్పటల్ స్టాఫ్ ప్రాజెక్టు మేనేజర్ వి.నరసింహుడు, ఎంఈసిప, ఓఆర్ధభ్యూఎస్, పిఈఎస్ పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీ ద్వారానే నడపాలి



**నందికొట్కూరు, మే 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీ ద్వారానే నడపాలని, ప్రైవేటీకరణ ఆపాలని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జి.వెంకటేశ్వర్లు, జిల్లా జాయింట్ సెక్రటరీ జయన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం రెండవ రోజు స్తానిక ఆర్టీసీ డిపో నందు ప్రధాన సమస్యల సాధనకై డిపో అధ్యక్షులు ఈ.ఎల్.గౌడ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, శ్రీశక్తి పథకంతో ఉద్యోగులు ఎదుర్కోంటున్న ఇబ్బందులను తొలగించాలని, ఉద్యోగ భద్రత సర్కులర్ నెం. 01/2019 ని అమలు చేయాలని, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, డిఏ మరియు పి.ఆర్.సి. బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీమ్ డ్యామేజీల రికవరీలను రద్దు చేయాలని, కొత్త టీములు ప్రవేశపెట్టాలని, ఐ.ఆర్.ప్రకటించి పి.ఆర్.సి.కమీషన్‌ను నియమించాలని, మెకానిక్ మరియు నానాపరేషన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరారు. వై.కె.స్వామి,ప్రసాద్, ఎం.ఎస్.రెడ్డి, పాపన్న, గఫార్, ఓబులేష్, గ్యారేజి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరానికి విశేష స్పందన



**నందికొట్కూరు, మే 17, ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవి భవనంలో ఆవోపా మరియు సువ్రత ఫౌండేషన్ మరియు ఏసియన్ వాస్కులర్స్ హాస్పటల్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పంధన లభించింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డాక్టర్. సోమాచారి,కె.ఉమాసిస్టర్, వేస్కులర్ రెసిడెంట్ హాస్పటల్ జోనల్ ఇన్‌చార్జ్ సురేందర్ దాదాపు 140 మందికి పరీక్షలు నిర్వహించి అందులో వ్యాధి నిర్ధారణ అయిన 40 మందికి రోగులకు తమ సొంత ఖర్చులతో హైదరాబాద్ తీసుకెళ్ళి లేజర్ చికిత్స నిర్వహించి తిరిగి సొంత ఊర్లకు చేరుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమిశెట్టి జయరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీనువాసులు, ఆవోపా అధ్యక్షులు కల్కి శ్రీనువాసులు, ప్రధాన కార్యదర్వి అల్వాల గురుమూర్తి, కోవాధికారి సర్విశెట్టి పార్ధసారథి, కార్యవర్గ సభ్యులు మాకం సుబ్బారావు, మాలే రాజేష్ పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోలు, డీజిల్ ధరలకు నిరసనగా తాడు కట్టి అర్ధనగ్నంగా లాగుతూ నిరసన



**నంద్యాల హాస్పటల్, మే 17, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ ఎన్నికల హామీని విస్మరించి పెట్రోలు, డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపడాన్ని నిరసిస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్తానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ నుండి అర్ధనగ్నంగా ట్రాలీ ఆటోకు తాళ్ళను కట్టి లాగి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా సమితి సభ్యులు డి.శ్రీనువాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏ.పి.మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్వి సుశీలమ్మ పాల్గొని మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం పేదలపై ఇంత బారం మోపుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదన్నారు. దేశంలో ప్రజల రక్తాన్ని పిండి కార్పోరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా మోడీ ప్రబుత్వం పని చేస్తోందని వారు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన స్పంధించి వెంటనే పెంచిన ధరలను రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటకృష్ణ, రమణారెడ్డి, ఏడుకొండలు, షఫీ, సురేష్, సిద్దయ్య, వెంగళరావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సంఘం ఏర్పాటు



**ఆస్పరి, మే 17, ప్రభాతవార్త:** నూతనంగా ఆస్పరి మండల గ్రామీణ వైద్యుల సంఘం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంఘం ఫేడా రేషన్ అధ్యక్షులు డాక్టర్.కె.జి.గోవిందురెడ్డి, ఎం.ఎస్.యురాల జిస్టు కర్నూలుజిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు జి.శ్రీనువాసులు యాదవ్, సంఘం కోవాధికారి రఘునాథ్‌రెడ్డి సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ సంఘం అధ్యక్షులుగా మునిస్వామి ఆచారి, మండల గ్రామీణ వైద్యుల సంఘం జనరల్ సెక్రటరీగా గిరిధర్ యాదవ్, సంఘం కోశాదికారి గోపాల్ యాదవ్, సంఘం కార్యదర్శిలుగా ఎస్.దావూద్ బాషా, టి.శ్రీనివాసులు యాదవ్, సంఘం మెంబర్లుగా వై.మునిప్రసాద్, ఏ.ఆంజనేయులు, కె.ప్రసాద్, వై. రాఘవేంద్ర, డి.సర్కార్, బి.నాగరాజు, మహబూబ్‌బాష,జి.కాటంరాజు, ఎం.తమ్మన్నా, పి.రవితేజ, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు గ్రామీణ వైద్యులు తమ పరిధిదాటి కాన్పులు, అబార్షన్లు చేయకూడదని, కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు.

# ఘనంగా శ్రీ పేట లక్ష్మీ చెన్నకేశవస్వామి 16 రోజుల పండగ

– రథ మండపంలోకి చేరిన లక్ష్మీ చెన్నకేశవస్వామి రథం – యధా స్థానంలోకి రథం



**గడివేముల, మే 17, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ పేట లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున తిరుణాల సందర్భంగా నూతన కళ్యాణ వధూవరువలైన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవస్వామి వార్ల 16 రోజుల పండగ వేడుకలను ఆదివారంనాడు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణమూర్తి, హేమ కేశవయ్యలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మూలవరులైన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవస్వామి విగ్రహాలకు విశేష అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం అంకురార్పణలకు, షోడోపచారములు నిర్వహించి ఉద్వాసన గావించారు. అనంతరం రథశాల వద్దకు చేరుకుని రథానికి పూజలు నిర్వహించి రథాంగ దేవతలకు ఉద్వాసన పలికారు. దీంతో వధూవరుల దీక్ష విరమణ జరిగినట్లు వేద పండితులు తెలిపారు. మండలకేంద్రంలోని ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని రథాన్ని తోస్తూ తిరిగి రథాన్ని మండపంలోకి చేర్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, యువ నాయకుడు శివనాగిరెడ్డి, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# పెంచిన చమురు ధరలపై సిపిఎం ధర్నా



**కోడుమూరు,మే 17, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ ఆదివారం స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి మండల సిపిఎం కార్యదర్శి రాజు మాట్లాడుతూ చమురు ధరలను పెంచి సామాన్యుల జీవితాలపై మోయలేని భారం మోపిందన్నారు. గత నెలల్లో 5 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల సమయంలో ధరలను పెంచలేదని, ఎన్నికలు ముగిసిన వెంటనే చమురు ధరలను పెంచిందన్నారు. దేశంలో బిజెపి పాలనల్లో దేశ ఆర్థిక సంక్షోభం తలెత్తిందన్నారు. సంపన్న వర్గాలకే బిజెపి పాలన సాగిస్తోందన్నారు. అంతో గాక కార్మిక రంగాలను కూడా అదోగతి పాలుచేసిందన్నారు. ప్రస్తుతం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక సంక్షోభంపై బంగారాన్ని కొనవద్దని,పొదుపు మార్గాలను పాటించాలని చేస్తున్న ప్రకటనలు అర్ధరహితంగా ఉన్నాయన్నారు. దేశ సంపద అంతా రిలియన్స్ అంబానీ,ఆదాని కంపెనీలకు దోచిపెట్టుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు గఫూర్‌మియ్యా, వీరన్న, బుడ్డప్ప, శివ, శంకర్, చంద్రశేఖర్, కర్రె శంకర్, వెంకటేశ్వర్లు, పరమేష్, సుధాకర్, మల్లికార్జున, బండా తాయప్ప, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ సభ్యత్వంతో రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందజేత



**మద్దికెర, మే 17, ప్రభాతవార్త;** మండలంలోని ఎడవల్లి గ్రామానికి చెందిన కీ.శే. కురువ ఎర్రమ్మ ప్రమాదవశాత్తు మృతిచెందారు. ఆమె ఎన్నో సంవత్సరాలుగా టీడీపీ పార్టీ కార్యకర్త రూ.100 సభ్యత్వం రుసుము తీసుకుంది. దురదృష్టవశాత్తు ఆమె యాక్సిడెంట్ కారణంగా చనిపోయింది. పార్టీ తరపున ఆమెకు రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ వచ్చింది. ఈ విషయంలో ఎంతో శ్రద్ధ వహించి ఆమె యాక్సిడెంట్‌లో మరణించిన విషయం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబుకుమార్‌కి ఎడవల్లి టీడీప నాయకులు తెలియజేసి, ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చేలా కృషి చేశారు. ఆమె ఫైల్‌ను స్వయంగా అమరావతికి తీసుకెళ్లి అక్కడ ఎంసీ చంద్రబాబునాయుడికి అందించారు. సీఎం వెంటనే అధికారులను ఆదేశించి ఇన్సూరెన్స్ మొత్తాన్ని విడుదల చేయించారు. కురువ ఎర్రమ్మ గారి పెద్ద కుమారుడు కురువ సురేంద్రకు చెక్కును అందించినట్లు టీడీపీ నాయకులు ఆకుల ఆనంద్, నంది జయరాం తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్



**నంద్యాల క్రైమ్, మే 17, ప్రభాతవార్త :** జిల్లాలో నేర నియంత్రన శాంతిభద్రతల పరిరోణలో బాగంగా నంద్యాల జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ అదేశాల జిల్లా వ్యాప్తంగా పోలీసు అదికారులు తమతమ స్టేషన్ పరిదిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత గలవారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భముగా పోలీసులు వారి నేరప్రవృత్తికి స్వప్తి పలికి సమాజములో మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగాఉండాలని హెచ్చరించారు. అనంతరము వారి ప్రస్తుత జీవన విదానము జీవనోపాది కోసం చేపడుతున్న వృత్తులపై అరాతీశారు. భవిషత్తులో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనరాదని మీపై పోలీసులునిరంతరము ఇఘా ఉంటుందని తెలిపారు. పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా చట్ట వ్యతిరేక కాన్యాకాలాపాల్లో పాల్గొంటే చట్ట ప్రకారము కఠిన చ్యలు తీసుకుంటామని స్పష్టము చేశారు.

# తాలీమ్-ఎ-హునర్‌కు ప్రత్యేక బస్సులు

– బస్సులను జెండా ఊపి ప్రారంభించిన టీడీపీ యువ నాయకులు కొంకా సిద్ధార్థనాయుడు



**ఆదోనిటౌన్, మే 17, ప్రభాతవార్త;** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వక్ ్ఫబోర్డు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలులో నిర్వహిస్తున్న తాలీమ్-ఎ-హునర్ టాలెంట్ టెస్ట్‌కు హాజరవుతున్న మైనారిటీ విద్యార్థుల కోసం ఆదోని నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఆదోని టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు పరీక్షకు హాజరవుతున్న 150 మంది ముస్లీం విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత బస్సులు, భోజన వసతులను కల్పించారు. ఈ సందర్భంగా ఆదివారం యువ నాయకులు కొంకా సిద్ధార్థనాయుడు బస్సును మైనారిటీ నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్షల్లో ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ముస్లీం మైనారిటీల అభ్యున్నతి, విద్యా పురోగతి, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఉమ్మీసలీం, రాష్ట్ర మైనార్టి సెల్ ఉపాధ్యక్షుడు కేఎండీ అల్తాఫ్‌హుసేన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అప్సర్‌బాషాతో తపటు అన్వర్‌బాషా, ఆరిఫ్, జాఫర్, ఇంతియాజ్, సదుల్లా, మహమ్మద్, ఖాజా, వలి, చాంద్, షేక్‌అమర్, పీరా, ఎహసేని, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలను తగ్గించాలి

– సీపీఎం నాయకుల డిమాండ్




**మంత్రాలయం, మే 17, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ నాయకులు తిక్కన్న, మండల నాయకులు హెచ్.జయరాజు డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ మంత్రాలయంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందన్నారు. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరోమాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, రవాణా చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యకర్తలు బి.అనిల్, టి.ప్రాణేష్, ఎం.దావీదు, టి.లక్ష్మన్న, జగదీష్, డి.ఆంధ్రయ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలి

– పీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్



**హాలహర్వి, మే 17, ప్రభాతవార్త;** వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని వాల్మీకుల హక్కుల పోరాట సమితి (వీఆర్‌పీఎస్) జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. ఆదివారం మండలకేంద్రమైన హాలహర్విలోని గోవిందమ్మ ఆలయం దగ్గర జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. గతంలో వాల్మీకులకు ఎస్టీ జాబితాలో స్థానం ఉండేదని, అయితే తర్వాతి కాలంలో దాన్ని తొలగించడంతో ఈ సామాజికవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వాల్మీకులు అత్యంత వెనుకబాటుతనానికి గురవుతున్నారన్నారు. పోరాడి సాధించుకున్న చారిత్రక హక్కును ప్రభుత్వం తక్షణమే పున:రుద్ధరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో చూసినా వాల్మీకులు ఎస్సీలుగానో ఎస్టీలుగానో ఉన్నారన్నారు. ఒక్క మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం రాజకీయ కుట్రలకు బలి పశువులుగా మారి ఏజెన్సీ, మైదాన ప్రాంతమంటూ విడదీసి వాల్మీకులను బీసీలుగా చూపుతున్నారన్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు. సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకుఉ పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం వాల్మీకి విగ్రహం వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, ఆలూరు తాలూకా అధ్యక్షులు వీరాంజనేయులు, తాలూకా ఉపాధ్యక్షులు అర్ధగేరి శ్రీనివాసులు, ఆలూరు మండలాధ్యక్షులు వరుణ్, హాలహర్వి మండల నాయకులు గోపాల్‌కృష్ణ, కర్ణ, కృష్ణ, మల్లికార్జున, బాపురం కృష్ణ, ఎంపీటీటీసీ గోపాల్‌తో పాటు ముఖ్య నాయకులు అన్నమయ్య, నాగరాజు, సుంకన్న, రామయ్య, జయరాం, రామాంజనేయులు, కురువల్లి శివ, వన్నూరప్ప, వన్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

– సీఐటీయూ నాయకుల డిమాండ్




**ఆదోనిలీగల్, మే 17, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలను తగ్గించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్. గోపాల్, తిప్పన్న, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ పార్టీ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ ఆదోని పట్టణంలోని టూరిస్ట్ లాడ్జ్, మాధవరం రోడ్డులో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందన్నారు. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరోమాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, రవాణా చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు చిరంజీవి, ఈరన్న, నారాయణ, శేఖర్, నాగరాజు, గౌరీశంకర్, వీరేష్, తాయన్న, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాటువైద్యం తిమ్మయ్యకు శ్రద్ధాంజలి



**రుద్రవరం, మే 17, ప్రభాతవార్త:** మండల కేంద్రం రు ద్రవరంలోని బేస్తకాలనీలో నివాసం ఉంటున్న నాటువైద్య దాదేపోయిన తిమ్మయ్యకు ఆదివారం ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి శ్రదా ్ధంజలి ఘటించారు. ఈసందర్భంగా మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి మాట్లాడుతూ రుద్రవరం గ్రామంలో నాటువైద్యంలో దాదేపోయిన తిమ్మయ్యను మండలంలోని చుట్టు పక్కల గ్రామాల్లో తెలియని వారంటూ ఉండరన్నారు. తిమ్మయ్య మరణించి గత రెండు సంవత ్సరాలు గడిచిన అనంతరం వారి కుమారులు మధుశేఖర్, రెండవ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మేం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించడం జరిగిందనా ్నరు. తిమ్మయ్య వారి తల్లిదండ్రులు నాటువైద్యంలో పాముకాటుకు, తేలుకాటుకు, విషపురుగులు మొదలైన విషపురుగులకు నాటువైద్యం అందించి ప్రాణాలు కాపాడి మంచి ఘనత కలిగిన కుటుంబం వారిదన్నారు. తిమ్మయ్య కలమశం ఎరుగని మంచి మనసుతో కూడిన చిరునవ్వులు పూయిస్తు అందరి హృదయాల్లో నిలిచిన మంచి మనిషి అన్నారు. తిమ్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసార కోరుకుంటున్నామని అలాగే వారి కుమారులు వారి తాత, వారి నాన్న బాటలో నడిచి నాటువైద్యం కోసం వచ్చిన ప్రజలకు సకాలంలో నాటువైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడి మంచిపేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని తిమ్మయ్య కుమారులను ఆయన పొగిడారు. అనంతరం తిమ్మయ్య కుమారులు గంధం వీర రాఘవరెడ్డికి, మాజీ జడ్పీటిసి అన్నలదాసు బాబు, మాజీ సర్పంచ్ ఎ నరసమ్మలకు శాలువలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు దేవగుడి జాకీర్ వుశేన్, పెద్ద బాలన్న, నం.1 ఉశేని, డిష్ భాస్కర్, వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్‌బాష, లాలు స్వామి, పుల్లయ్య పలువురు పాల్గొని నివాళ్లు అర్పించారు.

# చదువును మించిన సంపదలేదు

– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిద్యాల, మే 17, ప్రభాతవార్త :** చదువును మించిన సంపదలేదనీ గ్రంథాలయ అధికారిణి కే.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ అధికారిణి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ విద్యార్థులకు చదువును మించిన సందపదలేదనీ కావున కష్టపడకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. బాల్యం నుంచి క్రమశిక్షణతో వుండాలన్నారు.విద్యార్థులు " పిల్లలకు పెత్తనం అనే కథను "విద్యార్థుల చేత చదివించి దానిభావమును గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్‌క్రికెట్, ఆటలు, ఆడుకున్నారు. విద్యార్థులకు బిస్కెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడుబడిన భవనంలో జూదం ఆడుతున్న ఐదుగురు అరెస్టు

: ఐదుగురి నుండి 52ప్లేయింగ్ కార్డులు రూ.14250లు స్వాధీనం



**పగిద్యాల, మే 17, ప్రభాతవార్త :** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పగిద్యాల మండలం నెహ్రూనగర్‌లోని ఒక పాడుబడిన భవనంలో ఆదివారం జూదం నిర్వహిస్తున్న వారిపై ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది దాడి నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తుల నుండి రూ.14250 లు అదేవిధంగా 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

# వైఎస్సార్సీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినా మారడం లేదు

**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, మే 17, ప్రభాతవార్త;**



వైఎస్సార్సీపీకి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పినా మారడం లేదని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘువేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారీ పరిశ్రమల శాఖ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్‌పై వైఎస్సార్సీపీ యువజన విభాగం నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని హెచ్చరించారు. మా మంత్రి టీజీ భరత్ తన పదవిని అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడుతున్నారంటూ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వమే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు. ఆకాశం వైపు చూసి ఉమ్మేస్తే అది తిరిగి మన ముఖంపైనే పడుతుంది, వైఎస్సార్సీపీ నాయకులు చేసిన అవినీతి ప్రజలకు బాగా తెలుసు అని, అలాంటి వారు నేడు నిప్పులాంటి నాయకులపై బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర పరాజయానికి వారి అహంకార వైఖరి, అసత్య ప్రచారాలే ప్రధాన కారణమని గుర్తు చేశారు. ప్రజలు వైఎస్సార్సీపీ అక్రమాలను గమనించి వారిని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా బైరెడ్డి సిద్ధార్థరెడిడ తన వైఖరిని మార్చుకుని బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. లేకపోతే ప్రజలే రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. టీజీ భరత్ కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఉన్న ప్రజాదరణ, వారు దశాబ్దాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే వైఎస్సార్సీపీ నేతలు ఇలా చౌకబారు విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. టీజీ కుటుంబం ప్రజల కోసం నిరంతరం సేవలు అందిస్తోందని, వారి ఎదుగుదలను చూసి అసత్య ఆరోపనలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల.. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**: కర్నూలు, నంద్యాల జిల్లా పోలీసుల మధ్య ఉత్సాహభరిత పోటీ**

**; క్రికెట్ ఆడి సిబ్బందిని ప్రోత్సహించిన ఎస్పీలు విక్రాంత్ పాటిల్, సునీల్ షొరాణ్**





**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :**

పోలీసు సిబ్బందిలో ఫిట్‌నెస్, మానసిక ఉల్లాసం పెంపొందించడంతో పాటు పరస్పర స్నేహపూర్వక వాతావరణాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లా పోలీసుల మధ్య ఆదివారం కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ మైదానంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ కలిసి ప్రారంభించారు. అనంతరం ఇద్దరు ఎస్పీలు స్వయంగా మైదానంలోకి దిగి క్రికెట్ ఆడి పోలీసు సిబ్బందిని ఉత్సాహపరిచారు. కర్నూలు జిల్లా పోలీసు జట్టుకు విక్రాంత్ పాటిల్ కెప్టెన్‌గా, నంద్యాల జిల్లా పోలీసు జట్టుకు సునీల్ షొరాణ్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఇరు జట్ల మధ్య స్నేహపూర్వకంగా సాగిన పోటీలో నంద్యాల జిల్లా పోలీసు జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, పోలీసు విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు మానసిక ఉత్సాహాన్ని అందించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చేస్తాయన్నారు. సునీల్ షొరాణ్ మాట్లాడుతూ, కర్నూలు, నంద్యాల జిల్లా పోలీసుల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. క్రీడలు ఆరోగ్యం, శారీరక ధృడత్వానికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సుధాకర్, శ్రీనివాసులు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు మున్సిపాల్టిలో పెరిగిన మూడు ఎలక్షన్ వార్డులు



**నందికొట్కూరు,మే 17,ప్రభాతవార్త:**

కమీషనర్ మరియు సంచాలకులు పురపాలనా శాఖ మరియు ప్రభుత్వం ప్రొసిడింగ్స్ ఆర్ఓసి నెం.13032/2/2026/హెచ్1–2తేదీ 24.09.2025...01.04.2026 మేరకు ప్రస్తుతం మున్సిపాల్టి నందు 29 ఎలక్షన్ వార్డులను 32 ఎలక్షన్ వార్డులుగా కొత్తగా పునర్విభజన చేయాలని ఆదేశాలు వచ్చాయని మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపాల్టి చట్టం 1995 మేరకు వార్డు విభజన విధులు జీవోఎంఎస్.నెం.31 ఎంఎ..యుడి (ఎలక్షన్) తేదీ 03.02.1995 మరియు 03.02.1995 ప్రకారం వార్డు విభజనలో పురపాలక సంఘం వార్డులు ఉత్తరమున ప్రారంభమై తూర్పు, దక్షిణము తరువాత పడమర దిశకు క్లాక్ వైస్ దిశకు పూర్తి చేస్తూ 32 ఎలక్షన్ వార్డులుగా తయారు చేయబడిన ముసాయిదా విభజన హద్దులను1,నందికొట్కూరు పురపాలక కార్యాలయం, 2 ,రెవిన్యూ డివిజన్ అధికారి ఆత్మకూరు, 3,సబ్ రిజిష్టర్ వారి కార్యాలయం నందికొట్కూరు, 4,తహసిల్దార్ వారి కార్యాలయం నందికొట్కూరు,5,ప్రధాన తపాలా కార్యాలయం, 6,సబ్ ట్రెజరీ, 7,పట్టణ పరిధిలోని అన్ని వార్డు సచివాలయముల నోటీసు బోర్డు నందు ప్రజల సౌకర్యం కొరకు ఉంచడమైందని కమీషనర్ తెలిపారు. ప్రజలకు వార్డుల విభజనకు సంభంధించి సూచనలు సలహాలు 24.05.2026 లోపల పురపాలక సంఘం కార్యాలయంలో ఇవ్వవచ్చని ఆయన తెలిపారు.

## నేడు నగరపాలకలో పీజీఆర్ఎస్

**కర్నూలు మున్సిపల్, మే 17, ప్రభాతవార్తః**

కర్నూలు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం ఉదయం 9.30 గంటలకే స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకొని ఇకపై ఈకార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//.మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం

**: దాతలకు ఆలయ మర్యాదలతో సత్కారం**



**బనగానపల్లె, మే 17 ప్రభాతవార్త:**

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి ఆలయ అభివృద్ధి నిమిత్తం కడప జిల్లా ప్రొద్దుటూరు వాస్తవ్యులు గిద్దలూరు జయశంకర్ వారి కుమారుడు గిద్దలూరు యశ్వంత్ శివ రూ.50,116 నగదు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## బీసీ రాజారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన..సబ్ రిజిస్ట్రార్

**బనగానపల్లె, మే 17 ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్ కట్ట అశోక్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ రెడ్డి, సిబ్బందితో కలిసి బీసీ రాజారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణయ్య పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లాలో యద్దేశ్చగా మట్టి మాఫియా..?

**: పగలు రాత్రితేడా లేకుండా కుందూనూ త్రవ్వుతున్న మాఫియా?**





**నంద్యాల, మే 17,ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల జిల్లాలో మట్టి మాపియా అడగాలు రోజుకు రోజుకుపెట్రేగి పోతునే ఉన్నారు. ఈ ప్రభుత్వం అ ప్రభుత్వం అనే తేడా లేకుండా ఏ గవర్నమెంటు ఉన్నా కూడా మట్టి మాఫియా తమ కార్యకాలాపలు సాగిస్తున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా నిత్యము వందలాది ట్రాక్టర్లు టిప్పర్లతో మట్టిని తొలుతతునే ఉన్నారు. వివరాలోకి వెళ్తితే గత వైసిపిప్రభుత్వం కుందూ నదిని వెడల్పు చేసి వర్షాకాలంలో లోతట్టు పల్లెకు రోణ కల్పించాలనే ఉద్దేశ్యముతో నంద్యాల, గోస్పాడుచ బండిఅత్మకూరు, కోవెలకుంట్ల ఉయ్యాలవాడ,దొర్నిపాడు మండలాల్లో విస్తిరించి ఉన్న కుందూనది ని వెడల్పు కార్యక్రమములో బాగంగ కుందూలో ఉన్న మట్టి తోడి బయట కుప్పలుగా వేశారు. అదే నేటి మట్టిమాఫియాకు వరముగా మారింది.గోస్పాడు మండలంలోని రాయలపాడు వద్ద ఉన్న మట్టిని జేసిపిలతో త్రవ్వి నిత్యము వందలాది ట్రాక్టర్లు,టిప్పర్లతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కోక్కఎ టిప్పరు, రూ 3000 వేలనుండి రూ 5000వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిని చూస్తు అదికారులు మాత్రమే ఎలాంటి చర్యలు తీసుకోవడము లేదు. ఏమంటే అదికార పార్టి నాయకుల ఫోన్ కాల్సు అనే మాటు వినస్తోన్నాయి. అయితే ఎవరి వాట వారికి అప్పగిస్తున్నాము మాకు అడ్డుఏమిటని మట్టిమఫియా అంటున్నారు. కుందూ లోని మట్టినే కాకుండా దానిని అనుకుని ఉన్న పొలాలనుకూడా తోడి వేస్తున్నారని పొలాల రైతులు అంటున్నారు. కాని ఎవరికి చెప్పుకోలేరు. ఏమంటే అ మాఫియాతో ఎందుకులేని మిన్నకున్నామని అంటున్నారు. ఇక్కడ కుందూ అయితే బండిఅత్మకూరు, మహానంది, నంద్యాల, ఓంకారము, అత్మకూరు ప్రాంతాల్లోఅయితే ఎర్రమట్టిని నిత్యము తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. నాడు వైసిపి నాయకులు అండా నేడు తెలుగు దేశం నాయకులు సపోర్టుతో నిత్యము రాత్రుల్లో వందల సంఖ్యలో టిప్పర్లతో తరలిస్తున్నారు. మహానంది తదిర ప్రాంతాల్లోఅయితే ఈ టిప్పర్ల దెబ్బకు కొన్ని పూరిగుడిసెలు నేలకు ఒరిగి పోతున్నాయిన అ లాగే కొన్ని మట్టి మిద్దెలు పగుళ్ల చీలుతున్నాయని గృహ యజమానులు లోదిబో అంటున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నా ఇద్దరు ఒకరు ఐపియస్ అదికారి సునీల్‌షేరాన్, మరొకరు ఐఎయస్ అదికారి కలెక్టరు రాజకుమారి లకు ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే ఉన్న కలెక్టరు రాజకుమారికి ప్రభుత్వంలో మంచి పేరుంది. ఇలాంటి గుర్తింపు ఉన్న ఇద్దరు అదికారులు తలుచుకుంటేమట్టి మాపియాను నిర్మూలించడము పెద్దపని కాదని ప్రజలు అంటున్నారు. చూద్దాం ?




# మృతుడి దాసరి వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచిన వైసీపీ నేతలు..

**: వై ధరణిధర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి 60 వేల రూపాయలు ఆర్ పురుషోత్తంరెడ్డి 20వేల రూపాయలు**



**పెద్దకడబూరు మే 16 ప్రభాతవార్త :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త దాసరి వెంకటేష్ అలియాస్ ధరణిధర్ రెడ్డి మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాంపురం రెడ్డి సోదరులకు తీరని లోటు ఆయన మరణాంతరం దేవుడు ఆత్మకు శాంతి కల్పించాలని కోరు కుంటూ ఆదివారం వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మరియు ఆదోని నియోజకవర్గం పరిశీలకులు ఆర్ పురుషోత్తం రెడ్డి, నివాళుల ర్పించారు. అలాగే మంత్రాలయం శాసనసభ్యులు వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వై ధరణిధర్ రెడ్డి ప్రదీప్ రెడ్డి 60 వేల రూపాయలు, ఆర్ పురుషోత్తం రెడ్డి 20 వేల రూపాయలు మృతుడు కుటుంబానికి సహాయం చేశారు అలాగే దాసరి వెంకటేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు

## జానియర్ సివిల్ జర్జిగా మంజుల బాద్యతలు



**కోవెలకుంట్ల, మే 17,ప్రభాతవార్త :**

కోవెలకుంట్ల .జూనియర్ సివిల్ జర్జికోర్టు జర్జిగా మంజులను నియమించడము అమె బాద్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఇంచార్జి జర్జిగాబనగానపల్లెకు జర్జిపని చేశారు అమె స్థానము గుంతకల్లులో పని చేస్తున్న మంజులను హైకోర్టు నియమించడము అమె బాద్యతలు స్వీకరించారు.జర్జిని సీనియర్ లాయర్లు వాసగిరి సాయికృష్ణమూర్తి, ప్రేమనాదు, జియల్ నరిసంహులు, చంద్ర, రమేష్ తదితరులు శాలువలు కప్పి స్వాగతించారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుకు నిరసనగా వైఎస్సార్సీపీ ఆందోళన

**: తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన, వినతిపత్రం సమర్పన**

**బనగానపల్లె, మే 17 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ ఈనెల 18వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు బనగానపల్లె మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిరసన అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.డి. యూనస్ అలీ

**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చీఫ్ బయోకెమిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.డి. యూనస్ అలీని ఏకగ్రీవంగా నామినేట్ చేసినట్లు ఫోరం సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా యూనస్ అలీ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారుల సేవా సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు పరిపాలనా వ్యవహారాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తన సేవా కాలంలో నిబద్ధత, పారదర్శకత, సేవాభావంతో ప్రత్యేక గుర్తింపు పొందిన యూనస్ అలీ నాయకత్వంలో ఫోరం మరింత బలోపేతమై, రాష్ట్రవ్యాప్తంగా గెజిటెడ్ అధికారుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తుందనే విశ్వాసాన్ని సభ్యులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన గెజిటెడ్ అధికారులు, సహచరులు, మిత్రులు యూనస్ అలీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఆదోనిలో ముగిసిన అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలు



**– విజేతలకు ట్రోఫీని అందజేసిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**

**ఆదోనిటౌన్, మే 17, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలో రెండు రోజులుగా జరిగిన అంతర్ రాష్ట్ర 7–ఏ సైడ్ ఇన్విటేషనల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆదివారంతో ఘనంగా ముగిసింది. స్థానిక సిటీ ఫుట్‌బాల్ క్లబ్ ఆదోని ఆధ్వర్యంలో స్పోర్ట్స్ ఫర్ యూనిటీ అనే నినాదంతో ఈ నెల 15, 16వ తేదీల్లో ఈ పోటీలను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి మొత్తం 16 జట్లు ఈ టోర్నీలో పాల్గొని తమ ప్రతిభను చాటాయి. జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు బరిలోకి దిగడంతో ప్రతి మ్యాచ్ క్రీడాభిమానులను అలరిస్తూ ఉత్కంఠభరితంగా సాగింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో హోరాహోరీగా తలపడిన సీఎఫ్‌సీ ఆదోని–విజయవాడ ఐజాక్ ఎఫ్‌సీ జట్టు ప్రేక్షకుల చేత చప్పట్లు కొట్టించాయి. ఆదోని సీఎఫ్‌సీ జట్టు విజేతగా నిలిచి, ఛాంపియనన‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ హాజరై రన్నర్, విన్నర్ జట్లకు ఆమె చేతులమీదుగా ట్రోఫీలు, నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో ఓడిన, గెలిచిన వారు సమానంగా గెలుపు, ఓటములను తీసుకోవాలన్నారు. అనంతరం క్రీడాకారులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సిటీ ఫుల్‌బాల్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్‌సైఫుల్లాబాషా, కార్యదర్శి పి.మస్తాన్‌వలి, సంయుక్త కార్యదర్శులు ఎస్.జగన్నాథ్, కె.సురేంద్రలు పాల్గొన్నారు.

# ఆదోనిలో వీఆర్వో.. కిడ్నాప్ కలకలం..?

**టిడిపి నాయకుడు బత్తిన కుబేర్నాథ్ కిడ్నాప్ చేశాడంటూ కుటుంబ సభ్యులు ఫిర్యాదు**



**ఆదోని క్రైమ్ మే 17 ప్రభాతవార్త :**

ఆదోని పట్టణంలో ఆదివారం కిడ్నాప్ వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ఆదోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనలో వీఆర్వో బీటీ సురేష్‌ను పారిశ్రామికవేత్త కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బత్తిన కుబేర్నాథ్ కిడ్నాప్ చేశాడంటూ బాధి తబాధితుడి కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు వెంటనే అప్రమత్తమై ఫోన్ లొకేషన్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మధిరె శివారులో ఉన్న ఎన్డీబీఎల్ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహించి, వీఆర్వో సురేష్‌ను గుర్తించినట్లు సమాచారం. అనంతరం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై బాధితుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కిడ్నాప్‌కు దారితీసిన కారణాలు, ఘటన వెనుక ఉన్న పూర్తి వివరాలపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటన ఆదోని పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

